జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
ఆదివారం 07-12-2025 పేజీలు:6




# ప్రభుత్వం సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తా.

## సర్పంచ్ అభ్యర్థిగా సపావత్ అచ్చమ్మ.



**సీరోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని. మోదుగుడ్డ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపావత్ అచ్చమ్మ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారానికి,గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తండా పురవీధులలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అద్దె భవనాలు.. శిథిల పంచాయతీలు!

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా గ్రామ పాలన
- నాడు నూతన జీపీ భవనాలకు కేసీఆర్ శ్రీకారం
- నేడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముందుకు సాగని పనులు
- నిధులున్నా నిర్మాణంపై సర్కారు నిర్లక్ష్యం
- ఫలితంగా అద్దె భవనాల్లోనే కార్యకలాపాలు
- కూలిపోయే స్థితిలో కొన్ని భవనాలు

4 లో

# ప్రచార జోరు

- వాట్సప్ వేదికగా ప్రచార జోరు
- కుల సంఘాలతో సంప్రదింపులు
- యువతను ఆకట్టుకునే ప్రయత్నంలో అభ్యర్థులు

4లో

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఇప్పుడిప్పుడే జోరందుకుంటోంది. గ్రామాలు, వార్డుల వారీగా ఎవరికి వారు సమూహాలను ఏర్పాటు చేసుకుని ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకట్టుకోవడానికి వాట్సాప్ వేదికగా తమ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వాట్సాప్ గ్రూపులు, స్టేటస్‌లు, వీడియోలు వంటివాటిని విస్తృతంగా వాడుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఓటర్లకు నేరుగా సందేశాలు పంపిస్తూ ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. చాలా వరకు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో యువత, ప్రజలు వివిధ పనులు, ఉద్యోగరీత్యా ఉదయం వెళ్లి సాయంత్రం లేదంటే రాత్రి సమయాల్లో తిరిగి ఇళ్లకు వస్తున్నారు. దీంతో వారిని ప్రత్యక్షంగా కలిసే పరిస్థితి ఉండదు. ఈ తరుణంలో చాలా మంది అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న వారిని వాట్సాప్ గ్రూపుల్లో చేర్చి ప్రచారాలను చేపడుతున్నారు.



ప్రజాజ్యోతి మహబూబాబాద్



## దుబ్బతండా సర్పంచ్ గా విజయ ఏకగ్రీవం

**తొర్రూరు, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) :** తొర్రూరు మండలం దుబ్బ తండా పంచాయతీ పోరులో కాంగ్రెస్ బలపరిచిన బాదావత్ విజయ లింబా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయింది.బీఆర్ఎస్ అభ్యర్థి బాదావత్ రవీందర్ పోటీ నుంచి తప్పుకోవడంతో కాంగ్రెస్ ఖాతాలో ఒక సర్పంచ్ చేరింది.సర్పంచ్ స్థానంతో పాటు తండా పంచాయతీలోని 8 వార్డులకు గాను 7 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ప్రస్తుత ఎన్నికల్లో తండాకు చెందిన పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ తండావాసులు సమావేశమై చర్చించుకుని ఏకగ్రీవానికి అంగీకరించారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు కావడంతో బరిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి పోటీ నుంచి వైదొలిగారు. 11వ తేదీన అధికారికంగా ఏకగ్రీవాన్ని ప్రకటించనున్నారు.ఈ సందర్భంగా సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బాదావత్ విజయ లింబా మాట్లాడుతూ తండా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని,ఏకగ్రీవం అయితే రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షల నజరానా ప్రకటిస్తున్నందున తండావాసులు ఏకమై చర్చించుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా దుబ్బ తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీని ఇచ్చారు.తనపై నమ్మకంతో కాంగ్రెస్ తరపున అభ్యర్థిగా తనను ప్రకటించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్లాయి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం

**కొత్తగూడ డిసెంబర్ 6 ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీమతి పెనుక సిరి వెన్నెలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కృషితో కార్లాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కార్లయి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు పార్టీ శ్రేణులుమరియు గ్రామ పెద్దలు ప్రజలు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులకు గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు సర్పంచ్ సిరివెన్నెల కృతజ్ఞతలు తెలిపారు.



# నాయకున్ని కాదు... మీ సేవకున్ని..!!

- గ్రామ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెస్తా,
- వినూత్న మేనిఫెస్టో ప్రజల వద్దకు ప్రచారం..
- బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చందు రాజ్ కుమార్.





**నెల్లికుదురు, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** నేను నాయకుడిని కాదు, ప్రజలకు సేవ చేసే సేవకున్ని అని నెల్లికుదురు మేజర్ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చందు రాజకుమార్ స్పష్టం చేశారు. శనివారం మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు సభ్యులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన ఇంటింటికి తిరిగిఓటర్లతో తనప్రణాళికను వివరిస్తూ , ప్రజల కష్టసు ఖాల్లో పాలుపంచుకుంటూ తమలో ఒకరుగా ఉంటా మని హామీ ఇచ్చారు. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన నెల్లికుదురును గత పాలకులు30 ఏళ్ల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో నిర్లక్ష్యపు ధోరణికి నిలువుటద్దంగా నిలిచిపో యింది అన్నారు. ఎన్నికల ప్రణాళికలో భాగంగా కొత్త రోడ్ల వీధిలైట్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంతో పాటు మండల కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రిని 50 పడకల పెంపుగా, కేంద్ర మంత్రులు, కిషన్ రెడ్డి,బండి సంజయ్, హుస్సేన్ నాయక్ సహకా రంతో 10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. రైతు సంఘం(ఎఫ్ఈఓ) ఏర్పాటు చేసి సబ్సిడీతో పసుపు మిర్చి ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటు చెత్త రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు డంపింగ్ [illegible] చేపట్టడంజరుగుతుందన్నారు.ప్రజల సమక్షంలో గ్రామసభ వెంటనే నిర్వ హించి నిర్ణయాలు నిధుల ఖర్చు వివరాలను ప్రజల సమక్షంలోనేతెలియజేయడం జరుగుతుందన్నారు. పాత గోడౌన్ స్థలంలో వందమంది కెపాసిటీతో నూతన లైబ్రరీ ఏర్పాటు, గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భవ మోడీ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు, స్థానిక బస్టాండ్లో నెలకొన్న అవిశ్కృత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించను న్నామన్నారు. గ్రామంలో మహిళలు, యువకులు వృద్ధులు ఆశీర్వదించి తన అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# యుగపురుషుడు..అంబేద్కరుడు..!!




జిల్లా పట్టు పరిశ్రమ, ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న.




**నెల్లికుదురు, డిసెంబర్6, (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ శిల్పి సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన యుగపురుషుడు డాక్టర్ అంబేద్కర్ అని జిల్లా పట్టు పరిశ్రమ,ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న అభివర్ణించారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన “డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్” వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిపట్టుపరిశ్రమ, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జినుగు మరియన్న ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలర్పించి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జినుగు మరియన్న, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య, సమాన హక్కులు, న్యాయం, సామాజిక పురోగతి అనే విలువలను భారత సమాజంలోబలంగా నాటిన మహానుభావుడని, అణగారిన వర్గాలకు వెలుగు చూపిన మహోన్నత నాయకుడని,రాజ్యాంగాన్ని రచించే సమయంలో ప్రతి పౌరుని హక్కులు, మానవ విలువలు, స్వేచ్ఛను రక్షించేలా చేసిన కృషి అమోఘమని, అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువకుడు అనుసరించా లని సూచించారు. భారతదే శంలో సామాజిక సమాన త్వం,మానవ హక్కులు, అక్షరాస్యత పెంపు వంటి రంగాల్లో అంబేద్కర్ గారి పాత్ర అపారమైనదన్నారు. విద్య అన్నది వ్యక్తిని మాత్ర మే కాదు, సమాజాన్ని కూడా మార్చగల శక్తి అని అంబేద్కర్ నమ్మి, తన జీవితకాలంలో ఎక్కువ సమయాన్ని పుస్తకాలతో గడిపి ప్రపంచ మేధావిగా నిలిచారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలలో వెలుగులు నింపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి యువతకు అత్యంత సముచితమని, విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, స్ఫూర్తి పొందాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో సేవాభావం, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రతి వాలంటీర్ సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలనిపిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లడే మహేందర్, అధ్యపకేతర బృందం ప్రదీప్, గౌరీ శంకర్, లక్ష్మణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జేమ్స్, శ్రీకాంత్, వీరన్న, నితిన్, సౌమ్య, వైష్ణవి, మౌనిక, అక్షిత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి



**కొత్తగూడ డిసెంబర్ 6 ప్రజాజ్యోతి:** కొత్తగూడ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బీ ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి కార్యక్రమం కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ ప్రజా సంఘాలు "తుడుం దెబ్బ", "ఆదివాసీ సంక్షేమ పరిషత్", "అంబేద్కర్ సంఘం" నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బాబా సాహెబ్ డా. బీ ఆర్ అంబేద్కర్ మహారాష్ట్ర లోని మెహర్ కులం లో పుట్టి చిన్నప్పటి నుండి పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో చదువుకునే రోజులలో ఎంతో కుల వివక్షను ఎదుర్కొని ఎంతో మనోవేదన అనుభవించాడు. తనలాగా తన జాతి ప్రజలు అత్యంత వెనుకబడిన ప్రజలు ఇటువంటి ఇబ్బందులకు గురికావద్దని గొప్ప చదువులు చదివి ఇతర దేశాలలో కూడా పిహెచ్డి లు చేసి తిరిగి భారతదేశం వచ్చి ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కోసం కుల నిర్మూలన వ్యవస్థ కోసం సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడాడు. ఎంతో మేధస్సు కలిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి గ భారత రాజ్యాంగ నిర్మాతగా నెహ్రూ క్యాబినెట్లో స్వాతంత్ర భారత తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. న్యాయ గోవిందుడు అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజల కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం పరితపించి భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజల కోసం రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. భారత ప్రభుత్వం 1990 సంవత్సరంలో "భారతరత్న" అవార్డుని ప్రకటించడం జరిగింది. భారతదేశ ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లి భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ నాయకులు కుంజ నర్సింగ రావు పూనేం సందీప్ మల్లెల సారయ్య ఏంపల్లి రమేష్ కంగాల వెంకన్న అంబేద్కర్ సంఘం నాయకులు రాజాం సారంగం జిమ్మిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అంబేద్కర్

**కొత్తగూడ డిసెంబర్ 6 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత దేశ వైతాళికులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి డిసెంబర్ 6న ఆ మహానుభావుని 69వ వర్ధంతి సందర్భంగా పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మిడత పల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలు పీడిత తాడిత ప్రజలు సమానంగా బ్రతకాలని ఆర్థికంగా ఎదగాలని అన్ని వర్గాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రచించి పెట్టిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి సుమారు 80 సంవత్సరాలు జరుగుతున్నప్పటికీ కూడా ఈ దేశంలో ఇంకా కుల వివక్షత పరువు హత్యలు నడుస్తూనే ఉన్నాయి అలాంటి దౌర్భాగ్యమైన స్థితి పోవాలి అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతమై అభివృద్ధి చెందాలని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువకులు పనిచేస్తూ రాజకీయంగా సాంఘికంగా చైతన్యవంతులు కావాలని కుల వివక్షతలకు తావు లేకుండా అందరం సమాన విలువలతో గౌరవాలతో బ్రతికినప్పుడే అంబేద్కర్ ఆశించిన స్థాయిలో ఆయన ఆశయాలు కనుగుణంగా నడిచిన వాళ్ళం అవుతాము అని తెలియజేశారు అదేవిధంగా అంబేద్కర్ ప్రజాస్వామ్యంలో అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహానుభావుడు భారతరత్న అంబేద్కర్ గారు కావున ఆయన ఆశయాన్ని నెరవేర్చే విధంగా ప్రస్తుత ఎలక్షన్లలో మన ఓటు స్థానిక సంస్థలలో సరైన అభ్యర్థులకు ఓటు వేసి ఓట్లను అమ్ముకోకుండా దుర్వినియోగం చేయకుండా నిజాయితీ పరులకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిస్తున్నాం అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే దాంట్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలుగా మేము ముందుండి పని చేస్తున్న మని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ, మాదిగ యువసేన మాజీ మండల అధ్యక్షుడు మిడతపల్లి రవి మాదిగ, మాదిగ యువసేన మాజీ మండల కార్యదర్శి కొమ్ము వినయ్ మాదిగ, ల్యాదల రాకేష్ మాదిగ, గుగ్గిళ్ళ ఆనంద్ మాదిగ, బెడ బుడిగ జంగాల నాయకుడు పస్తం బిక్షపతి, బుగ్గల సురేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఆవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..!!

**స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో అభివృద్ధికి నిధులు తెస్తా.**

**శ్రీరామగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాధరి ప్రశాంత్..**

**నెల్లికుదురు, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** మీ వాడిగా నీ బిడ్డగా, ఆదరించి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని శ్రీరామగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాధరి ప్రశాంత్ స్పష్టం చేశారు. శనివారం ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనుల పట్ల జవాబుదారీగా ఉంటూ సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో నెలకొ న్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు, గ్రామ వార్డు సభ్యుల సలహా లు,సూచనలతో నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటు, అంతర్గత రోడ్లు సైడ్ డ్రైనేజి నిర్మాణ పనులు, విద్య ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనులు చేపట్టడం జరుగు తుందన్నారు. గ్రామ శివారు వెంకటాపూర్,తండావాసుల ప్రయోజనాల దృష్ట్యా కావలసిన మౌలిక వసతులు తగినసౌకర్యాలు చేపట్టడంజరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా అందే విధంగా కృషిచేస్తామన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచు కుంటూ తమలోఒకరుగాఉంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో మహిళలు, యువకులు వృద్ధులు ఆశీర్వదించి తన అమూల్యమైన ఓటును "ఫుట్ బాల్"గుర్తుపై వేసి నన్ను గెలిపిస్తే అనే గ్రామాన్ని ఆదర్శంగా గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి.

**-సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.**

**బయ్యారం,,డిసెంబర్ 6. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం పార్టీలు బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం మూల మధుకర్ రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో మూడు పార్టీ ల ముఖ్య నాయకులు పాల్గొన్న పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించడానికి,ప్రతి గ్రామంలో, వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించాలని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును అందరికీ వివరించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీను,సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,సీపీఎం మండల కార్యదర్శి నంబూరి మధు,తిరుమల సంజీవరెడ్డి,చల్లగుండ్ల వెంకటనారాయణ,ఉప్పలపాటి బాబురావు,తమ్మిశెట్టి వెంకటపతి, వల్లాల వెంకన్న,అంగిరేకుల నాగేశ్వరరావు,కవిత,చెరుకుపల్లి నరేందర్,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే ఆయనకు నిజమైన నివాళి.

**-సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.**

**బయ్యారం,డిసెంబర్ 6. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బయ్యారం మెయిన్ రోడ్డు వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఆయన చేసిన ఎనలేని కృషి వలన నేడు సమాజంలో అంటరానితనం అసమానతలు లేకుండా అన్నీ వర్గాల ప్రజలు కలిసి జీవిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం అంబేద్కర్ చేసిన పోరాట పాలితమేనని ఆయన కొనియాడారు. సమాజంలో మనుషులకు మధ్య అవమానాలు, అసమాతలు లేకుండా స్త్రీ పురుష బేధాలు లేకుండా మనుషులందరూ ఒక్కటేనని ఒకటిగా జీవించాలని కలలు కన్న స్వప్నికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి అంబేద్కర్ కు



మనం ఇచ్చే నిజమైన నివాళి అంటే ఆయన కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనమిచ్చే ఘనమైన నివాళులలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్ట ర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,నంబూరి మధు,చెరుకుపల్లి నరేందర్,సారిక శ్రీను,వీరబోయిన సంపత్,కత్తి రమేష్, వల్లాలా వెంకన్న,తగిరే నిర్మల, చెరుకుపల్లి నర్సయ్య,బరిగల ఉపేందర్, కొత్త వీనయ్ బాబు,, ,తమ్మిశెట్టి వెంకటపతి, శ్రీను పాల్గొన్నారు..

## బయ్యారంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

**బయ్యారం,డిసెంబర్ 6. ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మండలంలోని ఎస్సి కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి,రక్షణ,నివాసం భావ ప్రకటనకు సమ న్యాయంతో రాజ్యాంగంలో పొందుపరిచిన భారత రాజ్యాంగ పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని ఈ



సందర్భంగా నరేందర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నర్సయ్య,బరిగేలా ఉపేందర్, అలెక్జెండర్, ప్రశాంత్, రాజశేఖర్, కృష్ణ,ఎల్లయ్య, సిద్దు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి.

**బయ్యారం డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధి సుంచు బందం తండ, భీమ్లా తండ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ఈ సందర్భంగా కామ్రేడ్ అశోక్ అన్న మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో 7 గ్రామ పంచాయతీలకు మా పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. గ్రామ పంచాయతీ ల అభ్యర్థులు కొత్తగూడెం అరెం కోటమ్మ, కోయగూడెం, పూసం నాగేంద్రబాబు, కాచినపల్లి ఇరుప మీనా, కంబాలపల్లి, సువర్ణపాక సునీత, అల్లిగూడెం, భూక్య వీరన్న, నారాయణపురం, బత్తుల రమణ, ఉప్పలపాడు, భూక్య హనుమ, మా పార్టీ గత 57సంవత్సరాల నుండి రాష్ట్రంలో, దేశంలో, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ప్రజా ఉద్యమాలు చేసింది. భూమి, భుక్తి, విముక్తి, కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం, అనేకమంది అమరవీరులు ప్రాణత్యాగం చేశారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిరిజనులకు, నిరుపేదలకు, అటవీ ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను నరికించి రైతాంగానికి పంచింది. మా పార్టీ నాయకత్వంలో పోరాటాల ద్వారా మౌలిక వసతులైన (నీటి వనరులు) చెరువులు, కుంటలు, బావులు ఏర్పాటు చేయడమే కాకుండా, రోడ్లు, ఇంటి నిర్మాణాలు, కరెంటు సౌలభ్యం కూడా పార్టీ నాయకత్వాన, పోరాడి సాధించుకోవడం జరిగింది. పోడు భూములకు పట్టా హక్కులకై పార్టీ నాయకత్వంలో పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి, పోరాటం చేసి విజయం సాధించింది. ఈ విజయాల సాధన కొరకు ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను ధారపోశార ని అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన ఉద్యమ సైద్ధాంతిక వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని గోదావరి లోయ విప్లవోద్యమంలో లక్షలాది ప్రజలు కదిలి వచ్చారు. రాజ్యం (పోలీసు) చేతిలో, భూస్వాముల గుండాల చేతిలో, అనారోగ్యాలతో, సహజ మరణాలతో ముఖ్యంగా ఎక్కువగా బూటకపు ఎన్కౌంటర్లలో వేల మంది విప్లవకారులు హతమైనారు. వారి రక్త తర్పణంతో నే మనకు ఈ విజయాలు అనగా పోడు భూములు వాటికి మౌలిక వసతులు. పాఠశాలలు రోడ్లు, కరెంటు వగైరా పార్టీ త్యాగాలు ప్రజలకు బాగా తెలుసని కామ్రేడ్ అశోకన్న అన్నారు. ఓట్లు అడిగే హక్కు మా పార్టీ న్యూ డెమోక్రసీ కే ఉన్నదని అశోక న్న అన్నారు. ఈ ఏడు గ్రామపంచాయతీలతో పాటు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో వరంగల్ జిల్లాలో నల్గొండ జిల్లాలోను గ్రామపంచాయతీ అభ్యర్థులను బరిలో నిలబెట్టాం స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో మా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఫుట్ బాల్ గుర్తుకు ఓటేద్దాం. బానోత్ స్వామిని గెలిపిద్దాం.

**-నారాయణపురం సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా....**

**బయ్యారం,డిసెంబర్ 6. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో గల నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోత్ స్వామి పోటీ నిలిచారు. గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, వ్యవసాయంలో రైతులకు సూచనలు



చేస్తూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను రైతులకు అండగా నిలుస్తూ నారాయణపురం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని నా జీవితం నా గ్రామానికి అంకితం అని గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన గ్రామాభివృద్ధి కావలసిన నిధులు అధికార పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా త్వరితగతన తెచ్చుకొని గ్రామ అభివృద్ధిలో ముందుకు వెళ్తానని స్వామి అన్నారు.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నా యొక్క గుర్తు అయిన పుట్ బాల్ పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని బానోత్ స్వామి ఓటర్లను కోరారు.ఓటర్లు అభ్యర్థిని గమనించి న్యాయం చేసే వ్యక్తుల్ని గెలిపించాలని,నిత్యం ప్రజల ముందు ఉంటూ ప్రజల సమస్యలు తీర్చుకుంటూ ముందుకు వెళ్లే వ్యక్తిని గెలిపించాలని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిలో ముందు ఉంటానని నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలనన్నారు.

## ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారంలో తమ ఓటు బ్యాంకులను కూడగట్టడానికి, సామాజిక వర్గాల మద్దతు పొందడానికి కుల సంఘాల నాయకులతో సమావేశమై, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. కొన్ని కుల సంఘాలు తమ సామాజిక వర్గంలో బలమైన పట్టు కలిగి ఉంటాయి, వీరి మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించడం సులభం అవుతుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కుల సంఘాల మద్దతు కోసం తాపత్రయపడుతున్నారు. చట్టపరమైన నిబంధనలు ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రచారంలో కులాల ప్రస్తావన, కుల సంఘాల సంప్రదింపులు సర్వసాధారణంగా జరుగుతున్నాయి.

## అద్దె భవనాలు.. శిథిల పంచాయతీలు!

నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో పరుగులు పెట్టిన పల్లెలు నేడు నిధులు లేక అస్తవ్యస్తంగా మారాయి. ప్రతి చిన్న గ్రామ పంచాయతికీ సొంత భవనం ఉండాలన్న గొప్ప సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం ఉపాధి నిధులతో నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అర్థాంతరంగా వదిలేసింది. నిధుల విడుదలను పూర్తిగా నిలిపివేసింది. ఫలితంగా శిథిల భవనాలు.. అద్దె గదుల్లో గ్రామ పంచాయతీల పాలనా వ్యవస్థ కునారిల్లుతున్నది. గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పదేళ్ల పాలన సాగింది. ప్రతి చిన్న జీపీకి సొంత భవనం ఉండాలనే సంకల్పంతో అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం ఉపాధి నిధులతో నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే, ప్ర భుత్వం మార డం.., అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు నూతన జీపీ భవన నిర్మాణాలపై సీతకన్ను వేసింది. నిధుల విడుదలను పూర్తిగా నిలిపివేసింది. దీంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. ఫలితంగా కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలు కొన్ని అద్దె భవనాల్లోనే కార్యకలాపాలు నిర్వర్తిస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో శిథిల భవనాల్లో కార్యకలాపా లు సాగిస్తున్నాయి.